# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

సోమవారం | 15 జులై, 2024 | పేజీలు : 05


## ఘనంగా ముగిసిన క్రికెట్ టోర్నమెంట్



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో జరిగిన అండర్ 17 క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ఘనంగా ముగిసింది. రెండు రోజుల పాటు జరిగే క్రికెట్ టోర్నమెంట్ ఇంటర్నేషనల్ ఓమౌజయా యునైటెడ్ యంగ్ స్టార్స్ అసోసియేషన్ (ఐఎయువైఎస్ఎ) ఆధ్వర్యంలో నిర్వహించారు. మండలం నుండి మొత్తం పది జట్లు పోటీలలో పాల్గొనగా మొదటి నగదు బహుమతి ములుకనూరు హనుమాన్ వ్యాయామశాల, రెండవ బహుమతి వంగర ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు గెలుచుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ములుకనూరు ఎస్ఐ సాయిబాబు, సంస్థ అధ్యక్షులు తిరుమల రిషి, ఎస్ఆర్‌టి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మొగిలి హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో నిర్వహకులు హుస్సేన్ బాషా, స్టాలిన్, శ్రీను, ప్రశాంత్, కోర్ టీం సభ్యులు వంశీ, ములుకనూరు సభ్యులు చందర్, అంజి, చంటి, మనోజ్, గిరిచరణ్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# వర్ధన్నపేటలో రియల్ దందా

- రియల్‌ఎస్టేట్ వ్యాపారుల ఇష్టారాజ్యం
- పంచాయతీల అనుమతులు లేకుండానే వెంచర్లు, ప్లాట్‌ల విక్రయాలు
- పెద్దమొత్తంలో ప్రభుత్వాదాయానికి గండి
- చూసీచూడనట్టుగా వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులు
- ఇల్లంద, పంచాయతీల్లో 5 కుపైగా అనుమతులు లేని లే అవుట్‌లు





వర్ధన్నపేట పరిసర ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారులు బరితెగిస్తున్నారు. ఎలాంటి అనుమతులూ తీసుకోకుండానే వెంచర్లు వేసి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. మున్సిపల్ కేంద్రంలో ఆల్ ఫోర్స్ పాఠశాల ప్రక్కనే ఎలాంటి అనుమతులు లేకుండానే వెంచర్ వేశారు. బ్రోచర్లతో మాయచేసి ప్లాట్లు విక్రయించేస్తున్నారు. వ్యవసాయ భూమిని ప్లాట్లుగా మార్చేసి అన్ని అనుమతులూ ఉన్నాయంటూ రియల్ ఎస్టేట్ వ్యాపారులు కొనుగోలుదారులను నమ్మించి బురిడీ కొట్టిస్తున్నారు.

ప్రజాపక్షం/వర్ధన్నపేట

వర్ధన్నపేట మున్సిపల్, ఇల్లంద, కట్రియాలా గ్రామ పరిసర ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారులు బరితెగిస్తున్నారు. ఎలాంటి అనుమతులూ తీసుకోకుండానే వెంచర్లు వేసి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. అన్ని అనుమతులు ఉన్నాయంటూ బ్రోచర్లతో మాయచేసి ప్లాట్లు విక్రయించేస్తున్నారు. వ్యవసాయ భూమిని ప్లాట్లుగా మార్చేసి అన్ని అనుమతులూ ఉన్నాయంటూ రియల్ ఎస్టేట్ వ్యాపారులు కొనుగోలుదారులను నమ్మించి బురిడీ కొట్టిస్తున్నారు. ఇలంద, కట్రియాల గ్రామాలో ని పంచాయతీల్లో వర్ధన్నపేట మున్సిపల్‌లో రియల్‌ఎస్టేట్ వ్యాపారులు అధికార పార్టీకి చెందిన నాయకుల అండదండలతో అనధికారిక వెంచర్లు వేశారు. వీటికి ఎలాంటి అనుమతులూ లేవు. కనీసం పంచాయతీల నుంచి కూడా లే అవుట్ అప్రూవల్ తీసుకోలేదు. పంచాయతీల్లో రియల్‌ఎస్టేట్ వెంచర్లు వేస్తే నిబంధనల ప్రకారం 10 శాతం భూమిని కామన్‌సైట్‌గా వదలిపెట్టి పంచాయతీలకు ఈ భూమిని చూపాలి. రియల్‌ఎస్టేట్ వెంచర్లలో భవిష్యత్తులో భవనాల నిర్మాణం జరిగితే తాగునీటి వసతి, రహదారుల నిర్మాణం, విద్యుత్, పారిశుధ్యం ఇతరత్రా సౌకర్యాలను పంచాయతీలే కల్పించాల్సి ఉంది. అయినా పంచాయతీల నుంచి కనీస అనుమతులు తీసుకోకుండానే భూమిని ప్లాట్లుగా విభజించి వ్యాపారులు విక్రయాలు చేస్తున్నారు. వర్ధన్నపేట మున్సిపల్ కేంద్రంలో రహదారి సమీపంలో వర్ధన్నపేట నుండి జఫర్ గడ్డ కు వెళ్లే దారి పిరంగడ్డ దగ్గరి ప్రాంతంలో ఇటీవల వ్యవసాయ భూమిలో రియల్‌ఎస్టేట్ వెంచర్ వేశారు. ప్రస్తుతం ఈ భూమిలో నిర్మనా లు చేపడుతున్నారు.

### అధికారులు ఏం చేస్తున్నట్టు?

మున్సిపల్ లొ వెలసిన అక్రమ వెంచర్ లపై అధికారులు చర్యలు తీసుకోలేదు. ఇలంద గ్రామంలో వెంచర్లపై పంచాయితీ అధికారులు అనుమతు ఇవ్వకున్నా వెంచర్ లు వేశారన్న అంశం వివాదాస్పదమైంది. దీంతో పంచాయతీల ఆదాయానికి గండికొడుతూ అధికారులు వ్యవహరిస్తున్న తీరుపై పంచాయతీ అధికారులపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. అయినా , కిందిస్థాయి అధికారుల్లో సిబ్బందిలో మార్పు రాకపోవడం గమనార్హం.

# అమ్మ దయతో అన్నింటా శుభం జరగాలి...

## మాజీ మంత్రి ఎంఎల్‌ఎ హరీష్‌రావు

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్ :** సిద్దిపేట పట్టణ పరిధిలోని హౌజింగ్ బోర్డు కాలనీ కార్తికేయనగర్‌లో మూడు రోజుల పాటు ఘనంగా ప్రతిష్ట మహోత్సవాలు జరుపుకొని ఆదివారం భక్తులకు దర్శనం ఇచ్చిన శ్రీ ముత్యాల పోచమ్మ అమ్మవారిని మాజీ మంత్రి ఎంఎల్‌ఎ తన్నీరు హరీష్‌రావు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు మంగళ హారతులతో హరీష్‌రావుకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎంఎల్‌ఎ తన్నీరు హరీష్‌రావు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించినారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎంఎల్‌ఎ తన్నీరు హరీష్‌రావు మాట్లాడుతూ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని,అందరికి శుభం చేకుర్చాలని అమ్మవారిని వేడుకున్నారు. అనంతరం ఆలయ కమిటి సభ్యులు హరీష్‌రావును ఘనంగా సన్మానం చేసి అర్చకులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, బిఆర్‌ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొండం సంపత్‌రెడ్డి, యువజన అధ్యక్షుడు రెడ్డి ప్రభాకర్‌రెడ్డి,జనార్ధన్,కొత్తపల్లి శ్రీనివాస్,జైపాల్‌రెడ్డి,బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

### బూరుగుపల్లిలో ఈత మొక్కలు నాటిన హరీష్‌రావు

గౌడ కులస్తులు కుల వృత్తిలో రాణించాలని మాజీ మంత్రి సిద్దిపేట ఎంఎల్‌ఎ హరీష్‌రావు అన్నారు. ఆదివారం సిద్దిపేట అర్బన్ మండలం బూరుగుపల్లి గ్రామంలో గౌడ కులస్తులతో కలిసి 1100 మొక్క లు నాటారు. ఈ కార్యక్రమంలో స్థానిక తాజా మాజీ ప్రజాప్రతినిధులు, గౌడ సంఘం నాయకులు,సభ్యులు తదితరులు పాల్గొన్నారు. మాజీ ఎంపిపి మెరుపుల సరస్వతి విగ్రహాన్ని సిద్దిపేట రూరల్ మండలం చిన్నగుండవెల్లి గ్రామంలో మాజీ మంత్రి ఎంఎల్‌ఎ హరీష్‌రావు ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సరస్వతి,ఆమె కుటుంబం కెసిఆర్‌కు చేదోడు వాదోడుగా పనిచేసిందని అన్నారు. ఆమె 23 ఏళ్లు వివిధ పదవుల్లో ప్రజలకు సేవ చేశారని,అక్కపై ఉన్న ప్రేమను,గౌరవాన్ని నేను మాటల్లో చెప్పలేనని అన్నారు. సరస్వతి అక్క విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని,పుట్టినవాళ్లు గిట్టక మానరు,మంచి పని చేస్తే



## సిద్దిపేటలో జగన్నాథ రథయాత్రను ప్రారంభించిన ఎంఎల్‌ఎ హరీష్‌రావు, ఎంపి రఘునందన్‌రావు



**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** సిద్దిపేట జిల్లా కేంద్రంలో ప్రపథమంగా నిర్వహించి న జగన్నాథ రథయాత్ర మహోత్సం ఆదివారం అంగరంగా వైభవంగా నిర్వహించా రు. స్థానిక వెంకటేశ్వరాలయం వద్ద మెద క్ ఎంపి రఘునందన్‌రావు, ఎంఎల్‌ఎ హరీష్‌రావు, కాంగ్రెస్ ఇంచార్జి పూజల హరికృష్ణలు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా ఎంపి రఘునందన్‌రావు మాట్లాడుతూ పూరి జగన్నాథుడు పూజిం చే ప్రతి భక్తుడి ఆకాంక్ష అయిన దేవాల యం గర్బగుడిలో ఉన్న సంపద స్పష్టత ఇవ్వటానికి ఓరిస్సాలో బిజెపి సిఎం పదవి బాధ్యతలు చేపట్టిన వెంటనే నిధులు లెక్కించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టం చేశారు. అయోధ్యలో రామమందిరం నిర్మించిన మాదిరిగా మధురలో శ్రీకృష్ణ మందిరం నిర్మించ బోతున్నట్లు తెలిపారు. ఎంఎల్‌ఎ హరీష్‌రావు మాట్లాడుతూ జగన్నాథుడు అంటే విష్ణువు స్వరూపం, యావత్ ప్రపంచానికి ప్రభువు అన్నారు. జగన్నాథుడు రథ యాత్ర సిద్దిపేటలో మొదటిసారిగా పెద్దఎత్తున జరుపుకోవటం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. సిద్దిపేట అధ్యాత్మిక కార్యక్రమాలకు నెలవు అన్నారు. హనుమాన్ భక్తులకు ప్రప్రథమంగా అన్నదానం, అమర్‌నాథ్‌లో అన్నదానం కార్యక్రమం సిద్దిపేటలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జగన్నాథ రథయాత్ర ప్రతి ఏట అద్భుతంగా నిర్వహించుకుందామన్నారు. ఈసందర్భంగా భవాని డ్యాన్స్ అకాడమి విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## కొండపోచమ్మ ఆలయంలో ఎంపి ప్రత్యేక పూజలు



**ప్రజాపక్ష/జగదేవ్‌పూర్:** రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ ఆదివారం తిగుల్ నర్సాపూర్‌లో గల శ్రీ కొండపోచమ్మ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ సిబ్బంది ఎంపికి ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ ఆషాఢ మాసం కావడంతో కొండపోచమ్మ అమ్మవారిని దర్శించుకోవడం జర్గిందన్నారు. వర్షాలు సమృద్ధిగా పడి పాడి పంటలతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. కాగా అషాఢ ఆదివారం కావడంతో ఆలయానికి భక్తుల రద్దీ పేరిగింది. ఆలయం వద్ద ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సిబ్బంది తగు చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెసు నాయకులు నాయిని యాదగిరి, మహేందర్‌రెడ్డి, భానుప్రకాశ్ రావు, రాజు, మురళి తదితరులు పాల్గొన్నారు.

## పార్థివ దేహానికి నివాళులు



**ప్రజాపక్షం/వర్ధన్నపేట :** హన్మకొండ జిల్లా ఐనవోలు మండల పరిధిలోని ఒంటిమామిడిపల్లి గ్రామానికి చెందిన మామిండ్ల తిరుపతి కుమారుడు అభిలాష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆదివారం మృతి చెందగా తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నెని రవీందర్ రావు, ఎంజీఎం మార్చురీ వద్ద కు వెళ్లి వారి పార్థివ దేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు.

## బిజెపి నేత కుటుంబానికి కేంద్ర మంత్రి పరామర్శ



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ గ్రామానికి చెందిన బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గోదల సంపత్ ఇటీవల గుండెపోటుతో మృతిచెందాడు. ఆదివారం సాయంత్రం కేంద్ర మంత్రి బండి సంజయ్ కొత్తకొండలోని సంపత్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సంపత్ కుటుంబ సభ్యులకు అండగా ఉండానని హామీ ఇచ్చారు. కేంద్ర మంత్రి వెంట బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు పైడిపల్లి పృథ్వీరాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మాచర్ల కుమారస్వామి, గద్ద సమ్మయ్య, జిల్లా ఒబిసి మోర్చా ఉపాధ్యక్షులు ఊసకోయిల కిషన్,తదితరులు ఉన్నారు.

## గీత కార్మికులకు కాటమయ్య రక్ష

**ప్రజాపక్షం/వర్ధన్నపేట :** రాష్ట్రంలోని తాటి, ఈత చెట్లు ఎక్కి కల్లు గీసే గీత కార్మికుల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కాటమయ్య రక్ష కిట్లను పంపిణీ చేయ డం హర్షణీయమని గౌడ జర్నలిస్ట్ సంఘం నాయకుడు దొమ్మటి భానుచందర్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు.

## ఆపదలో మేము ఉన్నామంటూ
# తోటి ఉద్యోగుల చేయూత

### ఎస్ఐ శ్రీనివాస్ కుటుంబానికి 25 లక్షల ఆర్థిక సహకారం



**ప్రజాపక్షం / నల్లబెల్లి :** వాళ్ళంతా సమాజ శ్రేయస్సుకై నిత్యం నిమగ్నమయ్యే ఉద్యోగం వారిదైన పండుగ, పబ్బం, శుభకార్యం మనే మాట తీరిక లేకుండ ఎల్లవేళలా అందుబాటు ఉండి ప్రజల రక్షణ కోసం పరితపిం చే పోలీస్ ఉన్నత ఉద్యోగంలో అనుగోని ఆపద సంభవిస్తే ఆపదలో మేము ఉన్నామంటు ఏవ్వరి కోసం ఎదు రు చూడకుండా వారికి వారే జతకట్టి సాటి ఉద్యోగునికి సహాయం అందించుటకు ముందుకు వచ్చి చేయడంతో గ్రామంలో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు . భద్రాద్రికొత్తగూడ జిల్లా అశ్వారావుపేట ఎస్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీరాముల శ్రీనివాస్ ఉన్నత అధికారుల వేధింపులతో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడి ఈనెల 7న హైదరాబాద్ యశోధ ఆసుపత్రిలో చికిత్స పొందుతు మృతి చెందారు . పోలీస్ సబ్ ఇన్స్‌స్పెక్టర్ 2014 బ్యాచ్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ,తెలంగాణ రాష్ట్రంలో పని చేస్తున్న 746 మంది (సివిల్ ) ఎస్ఐలు పోలీస్ అధికారుల సంక్షేమ సంఘంగా ఏర్పాడి 2015 నుండి నేటి వరకు 87 లక్షల 50 వేల రూపాయలు వీధి నిర్వహణలో ఆశువులు భాసిన ఉద్యోగులతో పాటు ప్రమాదంలో గాయ పడిన వారికి సహాయం చేసినట్లు సంఘం అధ్యక్షులు ఎస్ఐ టి.శ్రీధర్ తెలిపారు . ఆదివారం వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని నారక్కపేట గ్రామానికి చెందిన మృతుడు అశ్వారావుపేట ఎస్ఐ శ్రీరాముల శ్రీనివాస్ కుటుంబ సభ్యులైన భార్య కృష్ణవేణి ,పిల్లలకు అసర కోసం 25 లక్షల రూపాయలను అందించి అదుకున్నారు. కుటుంబ భవిష్యత్తు కోసం ఆలోచించి ఏలాంటి ఇబ్బందులు పడకుండా ఉండేందుకు 2014 బ్యాచ్ పోలీస్ (సివిల్ ఎస్ఐ) అధికారుల సంక్షేమ సంఘం నిర్ణయం తీసుకుందని సంఘం అధ్యక్షులు టి. శ్రీధర్ తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ,తెలంగాణ రాష్ట్రంలో పని చేసే 2014 సివిల్ పోలీస్ ఎస్ఐలు వీధి నిర్వహణలో ప్రమాదం జరిగిన ప్రాణాలు పోయినా ఆ నష్టం వారి కుటుంబం పై పడకుండా పిల్లలు రోడ్డుపై పడకుడదనే సంకల్పంతో పోలీస్ సంక్షేమ సంఘం ఏర్పాడిందని తెలిపారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్న సంఘం అధ్యక్షులు టి.శ్రీధర్ మాట్లాడుతూ పోలీస్ ఉద్యోగం అనేది కత్తి మీది సాములాంటిది పని ఒత్తిడి ఏవ్వరికైనా ఉంటుంది కానీ సమస్యలను ధైర్యంతో ఎదుర్కోవాలి కానీ ఆత్మహత్యలకు పాల్పడ వద్దని సూచించారు . పనిలో వత్తిడిలు ఉంటే తోటి మిత్రులకు తెలిపాలి తప్ప ఆధైర్యం చెంది ఆత్మహత్యలకు పాల్పడి కుటుంబాన్ని ఒంటకి వాళ్ళను చేయవద్దన్నారు . ప్రజలకే ధైర్యం చెప్పే ఒక బృహత్తర ఉద్యోగంలో ఉండి ఇలాంటి చర్యలకు పాల్పడవద్దని ఎన్నో దారులు ఉన్నాయని ఉద్యోగ రీత్యా ఎన్ని వత్తిలు ఉన్నా ఎదుర్కోని నిలబడలని తోటి ఉద్యోగులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ ఉద్యోగుల సంక్షేమ సంఘం బాద్యులు రామక్రిష్ణ ,రవికుమార్ ,శ్రీనివాస్ , రామారావు ,పరమేష్ ,రవి ,భద్రయ్యలతో తెలంగాణ , ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పని చేస్తున్నా ఎస్ఐలు పాల్గొన్నారు .

## ఎంఎల్‌ఎలను చేర్చుకునే శ్రద్ధ..ప్రజా సమస్యలపై లేదు

### సిఎం రేవంత్‌రెడ్డిపై మెదక్ ఎంపి రఘునందన్‌రావు ఫైర్



**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** సిఎం రేవంత్‌రెడ్డికి పక్క పార్టీ ఎంఎల్‌ఎలను పార్టీలో చేర్చుకోవటంలో ఉన్న శ్రద్ధ.. డిఎస్‌సి వాయిదా వేయాలని కోరుతున్న.. గ్రూపు 2, గ్రూపు 3 ఉద్యోగాల పెంపుకోసం నిరుద్యోగులు చేస్తున్నపోరాటంపై రైతుబంధు,రైతుభరోసా రాలేదని అన్నదాతలు పడుతున్న బాధలపై సిఎం దృష్టి సారిస్తే బాగుండేదని మెదక్ ఎంపి రఘునందన్‌రావు విమర్శించారు. రాష్ట్రంలో సిఎం రేవంత్ రెడ్డి పాలన గాలికి వదిలేసారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో నెంబర్ టూగా చెప్పుకునే మంత్రి బిఆర్‌ఎస్ నాయకులు ప్రభుత్వాన్ని కూల్చమని చెప్పేవరకు వలసలు కొనసాగుతాయని చెప్పటం హాస్యస్పదమన్నారు. ఇలాంటి ప్రకటనలు చేస్తున్న మంత్రిని భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఆదివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో బిజెపి కార్యాలయ ఆవరణలో ఆదివారం రఘునందన్‌రావు పార్టీ నాయకులతో కలసి మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఎంపి రఘునందన్‌రావు మాట్లాడుతూ భారత రాజ్యాంగం నిర్మాత అంబేద్కర్ కోరుకున్న మాదిరి రాజ్యాంగం పరిడవిల్లాలని బిజెపి నాయకులు కోరుకుంటే భారత రాజ్యాంగం ఏన్నో పేజీలు ఉన్నాయో తెలువని కొంతమంది పెద్ద మనుష్యులు రాజ్యాంగంపై ప్రమాణం చేసిన సిఎం రేవంత్‌రెడ్డి పక్క పార్టీ ఎంఎల్‌ఎలకు సిఎం హోదాలో కండువాలు కప్పటం దురదృష్టకరమన్నారు. పక్క పార్టీ బిఫాంపై గెలిచిన ఎంఎల్‌ఎలను పార్టీలో చేర్చుకునే అంశం రాజ్యాంగం ఏ పేజీలో ఉందో తనకు తెలియదన్నారు. కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ చేతిలో పట్టుకొని తిరుగుతున్న రాజ్యాంగాన్ని ఒకసారి చదవండి.. మీరు గుంపు మేస్త్రీ అయితే పక్కన ఉన్న సెక్రటరీతోనైన చదివించుకోవాలన్నారు. వేరే పార్టీ బిఫాంపై గెలిచిన ఎంఎల్‌ఎలను స్వయంగా సిఎంగా కండుగా కప్పి పార్టీలో చేర్చుకోవద్దని నియమాన్ని పాటించండి.. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని సిఎం రేవంత్‌రెడ్డికి హితవు పలికారు. రాష్ట్రంలో పార్టీ బలోపేతమే లక్ష్యంగా జిల్లా కేంద్రాల్లో సొంత స్థలాల్లో పార్టీ కార్యాలయం నిర్మించుకున్నట్లు తెలిపారు. త్వరలో సిద్దిపేట జిల్లా కేంద్రంలో బిజెపి జాతీయ అధ్యక్షుడు కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జెపి నడ్డా చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు మోహన్ రెడ్డి, నాయకలు బాసంగారి వెంకన్న, వంగ రాంచంద్రా రెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, చింత సంతోష్, అయిత చందు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్‌ను బదిలీ చేయవద్దు



**ప్రజాపక్షం/దుబ్బాక:** దుబ్బాక వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ హేమరాజ్ సింగ్‌ను బదిలీ చేయవద్దని , పేదలకు వైద్యం అందిస్తున్న వైద్యుడు దుబ్బాకలోనే ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ మాలమహా నాడు రాష్ట్ర బ్యూరో చైర్మన్ ర్యాకం శ్రీరాములు డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన చిట్టాపూర్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వ ఆసుపత్రిలో నిస్వార్ధంగా పని చేస్తున్న డాక్టర్ హేమరాజ్ సింగ్ పేదల డాక్టర్ అని, మారుమూల ప్రజలకు సేవలు అందిస్తున్న గొప్ప వైద్యుడని, హేమరాజ్ సింగ్ సేవలను కొనియాడారు. హేమరాజ్ సింగ్‌ను దుబ్బాక నుండి బదిలీ చేయవద్దని దుబ్బాక ఎమ్మెల్యే, మెదక్ ఎంపీ, జిల్లా కలెక్టర్‌లకు, మంత్రులకు లేఖలకు లేక రాయనున్నట్లు తెలిపారు. వైద్య సేవలలో దుబ్బాక వంద పడకల దవాఖనకు వన్నె తెచ్చాడన్నారు. కార్యక్రమంలో విఠల్, రాజు, కిషన్, రాజు, శ్రీనివాస్, రాంచంద్రం, వెంకటయ్య, పర్శరాములు, పూర్ణచందర్ తదితరులు ఉన్నారు.

## జగన్నాథుని యాత్రలో అలరించిన మెరీడియన్ విద్యార్థులు..



**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్ :** హరే కృష్ణ సత్సంగం వారు నిర్వహించిన శ్రీశ్రీ జగన్నాథ రథయాత్ర మహోత్సవంలో భాగంగా స్థానిక మెరిడియన్ పాఠశాల విద్యార్థులు నృత్యం పట్టణ ప్రజలను అలరించినది. ఆదివారం సిద్దిపేట పట్టణంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయం నుండి జగన్నాథుని యాత్ర గాంధీ చౌక్,సుభాష్ రోడ్,విక్టరీ థియేటర్ మీదుగా ఘనంగా విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. పూరి జగన్నాథునికి సంబందించిన చారిత్రక అంశాలతో కూడిన మరియు దైవ సంబంధమైన పాటలతో నృత్యాలతో అలరించారు. జగన్నాథుని పాటలకు సంబందించి విద్యార్థులు చేసిన కోలాటం,దాండియా సిద్దిపేట పట్టణ ప్రజలను అలరించాయి. ఈ కార్యక్రమంలో మెరీడియన్ పాఠశాల ప్రిన్సిపాల్స్,ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ముదిరాజులను బిసి డి నుండి బిసి ఎకు మార్చాలి



**ప్రజాపక్షం/రాయపర్తి :** ముదిరాజులను బిసిడి నుండి బీసీఏ కు మార్చాలని ముదిరాజుల మహాసభ మండల అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఆదివారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ముదిరాజ్ మహాసభ తరుపున పోస్టర్ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజుల చిరకాల వాంఛ అయినా బిసిడి నుండి బీసీఏ కి మార్చాలని కోరుతూ ఈనెల 15 నుండి 20 వరకు ప్రతి మండల కేంద్రంలో రెవెన్యూ అధికారుల ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విన్నవించడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజు ల అభివృద్ధి కోసం కృషి చేయడంతో పాటు ముదిరాజులను బిసి డి నుండి బీసీఏ లోకి మార్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ జిల్లా సొసైటీ డైరెక్టర్ చెవ్వ కాశీనాథం, ముదిరాజ్ మండల టిఆర్ఎంఎస్ అధ్యక్షులు ముద్ర బోయిన సుధాకర్ ముదిరాజ్ మండల ఉపాధ్యక్షులు షాపురం సాయిలు, మైలారం సొసైటీ అధ్యక్షులు బోయిన కుమార్, జగన్నాథ్ పల్లి సొసైటీ అధ్యక్షులు నార బోయిన యాకయ్య, ముదిరాజ్ బురహాన్ పల్లి సొసైటీ అధ్యక్షులు జంగిలి నరేష్, ముదిరాజ్ గన్నారం సొసైటీ అధ్యక్షులు గూడెల్లి వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## డిఎస్‌పి మహాసభలను విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/దుబ్బాక:** జిల్లా కేంద్రమైన సిద్దిపేటలో ఈ నెల 28న ధర్మసమాజ్ పార్టీ తలపెట్టి జిల్లా మొదటి మహాసభలను విజయవంతం చేయాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ర్యాగట్ల చందు పిలుపునిచ్చారు. ఆదివారం మిరుదొడ్డి మండల కేంద్రంలో మహాసభ కరపత్రాన్ని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణలో 93శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ అగ్రకుల పేదల తరుపున డీఎస్పీ రాజకీయ యుద్ధం చేస్తుందన్నారు. అగ్రకుల పార్టీలైన కాంగ్రెస్, బిఆర్ఎస్, బీజేపీ పార్టీలు ఆయ పార్టీలో కేవలం గ్రామ స్థాయి పదవులకే పరిమితం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఎమ్మెల్యేగా, ఎంపీలుగా మెజార్టీ స్థానాలలో అగ్రకులస్తులే ఉంటున్నారని విమర్శించారు. పేదలకు రాజకీయ పదవులు ఇచ్చేందుకు డీఎస్పీ పార్టీ సిద్దంగా ఉందన్నారు. సిద్దిపేటలో జరిగే జిల్లా మహాసభలో తీర్మానం ప్రవేశపెట్టనున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి లక్ష్మన్, దీపక్ రాజ్, కుమార్ తదితరులు ఉన్నారు.



## కెసిఆర్ ఆశీస్సులు తీసుకున్న ఉద్యమకారుడు బెండ మధు



ప్రజాపక్షం/గజ్వేల్ : తెలంగాణ ఉద్యమకారుడు, గజ్వేల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెండ మధు తన జన్మదినాన్ని పురస్కరించుకొని ఆదివారం గులాబీ పార్టీ అధినేత కేసిఆర్ ఆశీస్సులు తీసుకున్నారు. మొదటగా కెసిఆర్ ను బెండ మధు నేతృత్వంలో పార్టీ నేతలు శాలువాతో సత్కరించగా, అనంతరం బెండ మధుకు కేసిఆర్ స్వీట్ తినిపించి శాలువాతో సన్మానించారు. ఆయన వెంట డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి పండరి రవీంద్రరావు తదితరులు ఉన్నారు.

## ఘనంగా ఎల్లమ్మ పండుగ



ప్రజాపక్షం/నిజాంపేట్ : ఆషాడ మాసం పురస్కరించుకొని మండల కేంద్రంలోని బండారి వంశస్థులు ఎల్లమ్మ పండుగను ఘనంగా నిర్వహించారని బైండ్ల నవీన్ అన్నారు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆషాడ మాసంలో దేవతలకు పూజించడం వలన అన్ని శుభాలే జరుగుతాయని ఎల్లమ్మ పండగ చేయడం కూడా శుభాలు జరుగుతాయన్నారు. అందులో భాగంగానే మల్కా చెరువు లోని తెప్పోత్సవం నిర్వహించడం జరిగిందన్నారు. ఎల్లమ్మ పండగ చేయడం కోసం హైదరాబాదు నుండి వచ్చి రెండు రోజులుగా ఎల్లమ్మ పండుగను నిర్వహిస్తున్నారు. వారి కుటుంబ సభ్యులందరికీ శుభాలు జరగాలని ఎల్లమ్మ తల్లిని కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో మణెమ్మ, శ్రీకాంత్, మహేందర్, ప్రమీల, ఎల్ల స్వామి, తిరుమల య్యా, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాపక్షం/నిజాంపేట్ : నిజాంపేటమండల కేంద్రంలోని రేణుక ఫంక్షన్ హాల్ లో 92 93 బ్యాచ్ కి చెందిన 10వ తరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ ఆనాడు చదువులు నేర్పిన గురువులను సన్మానించడం ఆనందంగా ఉందన్నారు. ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ పలువురు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి ఇక్కడే కలిసాము చదువులమ్మ చెట్టు నీడలో అంటూ విద్యార్థులు నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాలయ్య, మల్లయ్య, జనార్దన్ రెడ్డి, సత్యానందం, విద్యార్థులు సిపి ప్రశాంత్ రెడ్డి, ఎండి ఇక్బాల్, బి.నరేష్, వి. బాలకృష్ణ, రాజేందర్, సిహెచ్ నరేందర్, ఏం. రాజు, బి.తిరుమలి, అనిల్ కుమార్, మంజుల, మాధవి, ఉమారాణి, రేణుక, పద్మ, హేమలత, తదితరులు పాల్గొన్నారు.



## లక్ష గాజులతో వన దుర్గమ్మకు అలంకరణ

బోనాలు, సందడి తో భక్తుల హోరు

అమ్మవారి క్షేత్రమంతా భక్తజనం



ప్రజాపక్షం/పాపన్నపేట : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గ భవాని క్షేత్రంలో ఆషాడ మాసం రెండవ ఆదివారం పురస్కరించుకొని భక్తులు బోనాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా ఏడుపాయల క్షేత్రమంతా జనంతో నిండిపోయింది. ఆషాడ మాసం పురస్కరించుకొని ఏడుపాయల వన దుర్గమ్మను వివిధ రంగురంగుల లక్ష్య గాజుల తో అమ్మవారిని అలంకరించి పూజారులు దర్శన భాగ్యం కల్పించారు. వన దుర్గమ్మను భక్తులు దర్శించుకుని వివిధ మొక్కులు చెల్లించుకున్నారు. వేకువ జామునే పూజారులు శంకర్ శర్మ, రాజశేఖర్ శర్మ, మురళి, రామ్ శర్మలు అమ్మవారిని ప్రత్యేకంగా వివిధ గాజులతో అలంకరించారు. పచ్చని అడవుల్లో కొండ కోనల్లో మంజీరా నది తీరాన స్వయంభుగా వెలసిన వనదుర్గమాతను తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా కర్ణాటక,మహారాష్ట్ర, రాష్ట్రాల నుండి భక్తులు విచ్చేసి బోనాలు సమర్పించి అమ్మవారిని దర్శించుకున్నారు. దర్శించుకోవడానికి ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు చేసినప్పటికీ వీఐపీ దర్శనంతో పాటు జనరల్ దర్శనం లో గంటల తరబడి భక్తులు వేచి ఉన్నారు. బోనాల సందడి పోతరాజుల విన్యాసాలతో క్షేత్రమంతా భక్తులతో నిండిపోయింది. గల గల పారే మంజీరా నదిలో పుణ్య స్నానలు ఆచరించి ఒడిబియ్యం, తలనీలాలు, సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ పరిసరాలలో ఉన్న ప్రభుత్వ, ప్రవేటు సత్రాలన్నీ భక్తులతో నిండిపోయాయి. చెట్ల కింద భక్తులు సేదా తీరి వంట వార్పు చేసుకుని భక్తులు తిరుగు ప్రయాణమయ్యారు. భక్తుల జయ జయ ధ్వానుల మధ్య ఏడుపాయల వనదుర్గాదేవి క్షేత్రం హోరెత్తింది. ఆలయ అర్చకులు పార్థివశర్మ, పూజలు చేపట్టి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ చైర్మన్ బాలా గౌడ్, ఈవో కృష్ణ ప్రసాద్ పాలక మండలి సభ్యులు చక్రపాణి, ఆలయ సిబ్బంది లక్ష్మీనారాయణ, మధుసూదన్ రెడ్డి, బ్రహ్మం, ఏర్పాట్లు చేశారు. భక్తులు ఆలయ పరిసరాల్లోని ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా, ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండాపోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## లయన్స్ అంతర్జాతీయ జిల్లా 320డి కార్యదర్శిగా ఏలేటి



ప్రజాపక్షం/రామాయంపేట : రక్త, అవయవదాన కార్యక్రమాల్లో ముందుకు సాగుతున్న రామాయంపేటకు చెందిన ఏలేటి రాజశేఖర్‌రెడ్డిని లయన్స్ అంతర్జాతీయ జిల్లా 320డి కార్యదర్శిగా ఎంపిక చేస్తూ లయన్స్ 320డి గవర్నర్ నగేష్ పంపాటి ఉత్తర్వులు జారీ చేసి నియామక ఉత్తర్వులు అందజేశారు. శనివారం హైదరాబాద్‌లో జరిగిన క్యాబినెట్‌లో లయన్స్ జిల్లా కార్యదర్శిగా 202425 సంవత్సరానికి రక్త, అవయవదానాల ప్రచార కార్యదర్శిగా ఎంపిక చేయబడిన రాజశేఖర్‌రెడ్డి రూపొందించిన గోడపత్రికను విడుదల చేశారు. ఈసంవత్సరం గవర్నర్ ఎంపవర్ కార్యక్రమాల్లో ఆర్గాన్ డొనేషన్‌కు ప్రాముఖ్యత ఇవ్వబడిందని గత 34 ఏళ్లుగా లయన్స్ క్లబ్ రామాయంపేట చార్టర్ సభ్యుడిగా అన్ని రంగాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ గత రెండు దశాబ్దాలకు పైగా రక్త, అవయవదానాల అవగాహనకు స్కూల్, కళాశాల విద్యార్థులకు మారుమూల గ్రామీణ ప్రాంతాల ప్రజలకు గోడపత్రిక ద్వారా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్న రాజశేఖర్‌రెడ్డి సేవలను కొనియాడారు. తెలంగాణ రాష్ట్రంలో గల ఇతర క్లబ్‌లను సమన్వయ పరుస్తూ నేత్రదానానికి, అవయవ దానానికి, శరీరదానానికి కృషి చేయాల్సిందిగా ఈ సంవత్సరం గవర్నర్ ప్రధాన అంశాలలోని ఆర్గాన్ డొనేషన్‌కి ప్రాధాన్యతనిస్తూ అంతర్జాతీయ 320డి కార్యదర్శిగా ఎంపిక చేయడం జరిగిందని గవర్నర్ తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా అడ్వైజర్ లయన్ సూర్యారాజ్, లయన్స్ మాజీ గవర్నర్‌లు పి.లక్ష్మీ, గాందాని శ్రీనివాస్, మొదటి గవర్నర్ లయన్ అమర్నాథ్‌రావు, క్యాబినెట్ సెక్రెటరి లయన్ ఆసపల్లి శ్రీధర్, ట్రెసరర్ వెంపటి మదు, జిల్లా జీఎటి నాయకులు లయన్స్ ఎం. నాగరాజు, నరసింహారాజు, మర్రి ప్రవీణ్, సూర్యనారాయణ, మర్రి ప్రమోద్, క్యాబినెట్ నాయకులు లయన్స్ ఈ.వి రమణ, కోటిరెడ్డి, లక్ష్మణ్ యాదవ్, కొడాలి కిషోర్, విజయరంగా, వై.శ్రీనివాసరావు, శ్రీధర్, పి.వెంకటేశ్వర్లు, ఎస్.శ్రీనివాస్‌రావులు పాల్గొని పోస్టర్ ఆవిష్కరించిన రాజశేఖర్‌రెడ్డిని అభినందించారు.

## 510 జిఓ నష్టంపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తాం

ప్రజాపక్షం/జనగామప్రతినిధి : 510 జీవో మూలంగా 4వేల మంది ఉద్యోగులకు నష్టం జరుగుతున్నందున ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించే ప్రయత్నం చేస్తానని జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా అన్నారు. ఆదివారం జనగామలోని గబ్బెట గోపాల్‌రెడ్డి భవన్ సిపిఐ కార్యాలయంలో జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఆల్ క్యాడర్స్ సమావేశం జిల్లా అధ్యక్షురాలు జ్యోతి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి రామ రాజేష్ ఖన్నా ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. జీవో 510 వలన నష్టం జరిగిందన్నారు. దాని నిపరిష్కరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని తెలిపారు. ఉద్యోగులకు హెల్త్ కార్డులు, మ హిళా ఉద్యోగులకు 180 రోజుల వేతనం తో కూడిన సెలవులు మంజూరు చేయాలని, హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించాలని, కనీస వేతనం అమలు చేయాలని జిల్లా అధ్యక్షురాలు జ్యోతి డిమాండ్ చేశారు. ఏఐటియుసి వరంగల్ జిల్లా అధ్యక్షులు కందిక చెన్నకేశవులు మా ట్లాడుతూ జాతీయ ఆరోగ్య మిషన్‌లో పనిచేస్తున్న ఉ ద్యోగులు అందరిని వెంటనే ప్రభుత్వం రెగ్యులరైజ్ చే యాలన్నారు. వారికి కనీస వేతనాలు చెల్లించడంతో పాటు కేంద్ర ప్రభుత్వం కాలుగు కోడ్‌లుగా విభజించి న 29కోడ్లను రద్దు చేయాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖ లో పనిచేస్తున్న ఉద్యోగులు, వారి పిల్లలకు ఉచిత విద్య, ఉచిత వైద్యం అందించేలా ప్రభుత్వం కృషి చేయాలన్నారు.

### జాతీయ ఆరోగ్య మిషన్ నూతన కమిటీ ఎన్నిక

జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉ ద్యోగుల సంఘం జిల్లా నూతన కమిటి ఎన్నికలు జరిగింది. అధ్యక్షులుగా జ్యోతి, కార్యదర్శిగా గణేష్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పి.లిఖితారాణి, ఉపాధ్యక్షులు గా భాస్కర్, కోశాధికారిగా మల్లేశం, సహాయ కార్యదర్శిగా తిరుచరజిని, సభ్యులుగా సిహెచ్ అంజయ్య, డాక్టర్ భార్గవి, కొండ లత, అంజయ్య లక్ష్మి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షురాలు జ్యో తి మాట్లాడుతూ ప్రభుత్వం 510 జీవో ద్వారా జరిగిన నష్టాన్ని సరిచేయకుంటే పోరాటం చేస్తామని హె చ్చరించారు. ఈ కార్యక్రమంలో సాంబయ్య, సిహె చ్ నిర్మల, రజిని, లిఖిత, భార్గవి, మరిపెల్లి కవిత, రజిని, సౌజన్య, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## జీతాలు రాక కార్మికుల అవస్థలు



ప్రజాపక్షం /గార్ల : ప్రజలు ,డెంగు,మలేరియా, వంటి విష జ్వరాల భారిన పడకుండా ఎండనక,వాననక, పనిచేస్తూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుతూ చాలీ చాలని వేతనాలతో పనిచేస్తున్న గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు 8 నెలలుగా జీతాలు రాక కుటుంబ పోషణ భారమై అవస్థలు పడుతున్నారు. ప్రభుత్వం గాని అధికారులు గాని పట్టించుకునే వారే కరువయ్యారు.పల్లెలను పరిశుభ్రంగా ఉంచడానికి గత ప్రభుత్వం పెద్ద గ్రామ పంచాయతీలకు 9 మంది,చిన్న పంచాయతీలకు ముగ్గురు చొప్పున మల్టీపర్పస్ వర్కర్ల పేరుతో కార్మికులను నియమించింది. గార్ల మండలంలో 20 గ్రామ పంచాయతీలలో 90 మంది కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు. వీరికి ప్రతీ నెలా గ్రామ పంచాయతీ నిధుల నుండి ఒక్కొక్కరికి 9వేల 500 వందలు జీతం చెల్లించాల్సి ఉంది. కాని సర్కార్ వీరి జీతాలు ఆపేసింది. నెల నెల జీతాలు అందక కార్మికులు అవస్థలు పడుతున్నా పట్టించుకుయే వారు లేరు. ప్రస్తుతం పంచాయతీలకు ఖాతాల్లో చిల్లి గవ్వ కూడా లేక పోవడంతో బ్లీచింగ్ పౌడర్ కొనేందుకు కూడా ఇబ్బందులు ఎదురువతున్నాయని అధికారులు చెబుతున్నారు. ప్రస్తుత ప్రభుత్వమైనా పెండింగ్‌లో ఉన్న జీతాల ను విడుదల చేసి పారిశుద్ధ్య కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని కోరుతున్నారు.తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడిగా రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన చిర్రగోని ఉదయ్ ధీర్.

## మొక్కులు చెల్లించుకున్న భక్తులు



ప్రజాపక్షం/కొడిపల్లి : మండల పరిధిలోని తునికి గ్రామ శివారులో గల శ్రీ నల్ల పోచమ్మ ఆలయం ఆదివారం రోజున భక్తులతో రద్దీ నెలకొంది వేలాదిమంది భక్తులు దూర ప్రాంతాల నుండి వచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు భక్తులు అమ్మవారికి బోనాలు, ఓడి బియ్యం, నూతన వస్త్రలు సమర్పించారు. ఆలయ పూజారి శివప్ప, రాజేశ్వర్ శర్మ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఆలయ ఈవో రంగారావు భక్తులకు ఎలాంటి ఇబ్బందుల తలెత్తకుండా తాగునీటితోపాటు అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాట్లు చేయించారు. మాజీ చైర్మన్ లు గోపాల్ రెడ్డి, సాయ గౌడ్, అమర్ సింగ్, చల్లా మల్లేశం, మాజీ ఉపసర్పంచ్ కొండల్ రెడ్డి, నాయకులు తాళ్ల శ్రీకాంత్ రెడ్డి, తాళ్ల విష్ణువర్ధన్ రెడ్డి, తాళ్ల శ్రీనివాస్ రెడ్డి, తాళ్ల మాణిక్య రెడ్డి, ప్రభాకర్ చారి, తీగల శంకర్, కిరణ్ గుప్తా, చల్ల కుమార్, మధుసూధన్ గౌడ్, ప్రవీణ్ గౌడ్ ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జాతీయస్థాయి కరాటే టోర్నమెంట్‌కు కళ్ళకల్ విద్యార్థులు ఎంపిక

ప్రజాపక్షం/మనోహరాబాద్ : మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని మేజర్ గ్రామ పంచాయతీ కళ్ళకల్ గ్రామానికి చెందిన కనిగిరి మాన్విక,కనిగిరి మనస్విని లు జాతీయస్థాయి కరాటే టోర్నమెంటుకు ఎంపికైనట్లు కరాటే మాస్టర్ జనార్ధన్ తెలిపారు. కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో శనివారం కరీంనగర్ లోని ఇందిర గార్డెన్స్ ఆవరణలో రాష్ట్ర స్థాయి కరాటే సెలక్షన్స్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్ లో స్థానిక డైనమిక్ కరాటే అసోసియేషన్కు చెందిన విద్యార్థులు పాల్గొని పలు పతకాలను, గోల్డ్ మెడల్స్ ను సాధించడమే కాకుండా,ఆగస్టు లో హర్యానాలో జరిగే జాతీయస్థాయి టోర్నమెంట్ కు ఎంపికైనట్లు తెలిపారు. జాతీయస్థాయి కరాటే ఛాంపియన్షిప్ కు ఎంపికైన వారిలో 8,9 సంవత్సరాల విభాగంలో కనిగిరి మాన్విక, కనిగిరి మనస్వినిలు ఎంపిక వ్వడం చాలా సంతోషకరమైన విషయమని రాష్ట్ర నాయకులు శ్రీనివాస్, నరేందర్, సాయికుమార్ లు అభినందించారు.



# గూడూరులో వైభవంగా బీరన్న బోనాలు



ప్రజాపక్షం/కమలాపూర్: కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో భీరన్న బోనాలు ఆదివారం వైభవంగా జరిగాయి. కురుమ మహిళలు తమ ఇంటి నుండి బోనం తీసుకొని కురుమలు ద ప్పుచప్పుళ్ళు, డోలు వాయిద్యాల మధ్య శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలు, నృత్యకారులతో కలిసి ఆలయానికి చేరుకున్నారు. భీరన్న దేవతలకు నైవేద్యాలు సమర్పించి కోరిన కోరికలు నెరవేర్చాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం పెద్ద మనుషులు, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి యువజన సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



ప్రజాపక్షం/కమలాపూర్ : ప్రగతి యువజన సంక్షేమ సంఘం నూతన కమిటీ ఆదివారం ఎన్నిక జరిగింది. యువజన సంఘం అధ్యక్షుడిగా బాలసాని చిన్న కుమారస్వామి గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా పబ్బు అశోక్ గౌడ్, ఉపాధ్యక్షులుగా తోడేటి సుందర్, పబ్బు జగన్, కోశాధికారి కొండి కరుణ్, సహాయ కార్యదర్శి పచ్చిమట్ల రాజేందర్, సోషల్ మీడియా కన్వీనర్ కొత్తకొండ శ్రీకాంత్, పెరుమళ్ళ ఓంకేష్, గౌర వ అధ్యక్షులుగా బాలసాని దేవేందర్ గౌడ్, కమిటీ సభ్యులు వ్యవస్థాపకులు పబ్బు సతీష్ గౌడ్, తాళ్ళ నవీన్, పచ్చిమట్ల కుమారస్వామి, పబ్బు లక్ష్మణ్, మండ చరణ్ గౌడ్, ఈటల రమేష్, తోడేటి అశోక్, తోడేటి కుమార్, క్రాంతి, పులికంటి ప్రభాకర్, దుంపల సతీష్, బూడిద సురేందర్, బాలసాని హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ చైర్మన్ డాక్టర్ రియాజ్‌కు ఎమ్మెల్యేల శుభాకాంక్షలు



ప్రజాపక్షం/హన్మకొండ టౌన్ : హైదరాబాద్ అఫ్జల్‌గంజ్‌లోని తెలంగాణ రాష్ట్ర కేంద్రీయ గ్రంథాలయంలో ఆదివారం రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్‌గా డాక్టర్ రియాజ్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ రియాజ్ ప్రత్యేక ఆహ్వానం మేరకు పరకాల, వర్ధన్నపేట, భూపాలపల్లి ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్ రెడ్డి, కేఆర్ నాగరాజు, గండ్ర సత్యానారాయణరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రియాజ్‌కు ఎమ్మెల్యేలు పూలబొకే అందచేసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేల వెంట కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజుర్ల అశోక్, పీసీసీ కోఆర్డినేటర్ మార్క విజయ్,హన్మకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పింగిలి వెంకట్రామ్ రెడ్డి, నాయకులు డాక్టర్ పెరుమాండ్ల రామక్రిష్ణ, పులి అనిల్, మహ్మద్ చోటుతో పాటు మాజీ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి, హన్మకొండ టిపిసిసి నాయకులు, రెడ్ క్రాస్ సభ్యులు పుల్లూరి వేణు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# 19న అరుణాచలగిరికి హన్మకొండ నుండి ఆర్‌టిసి బస్సు

టీజీఎస్ఆర్టీసీ వరంగల్ రీజియన్ మేనేజర్ విజయభాను




ప్రజాపక్షం/హన్మకొండ : ఈ 19న మధ్యాహ్నం 3 గంటలకు తమిళనాడులోని అరుణాచలగిరికి హన్మకొండ బస్టాండ్ నుండి ఆర్టీసీ ప్రత్యేక లగ్జరీ బస్సును ఏర్పాటు చేసినట్లు టీజీఎస్ ఆర్టీసీ వరంగల్ రీజియన్ మేనేజర్ విజయభాను తెలిపారు.గురు పౌర్ణమి సందర్భంగా జూలై 21న అరుణాచలంలో జరిగే గిరి ప్రదక్షిణకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సును టీజీఎస్ ఆర్టీసీ వరంగల్1 డిపో నుండి ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 19న మధ్యాహ్నం 3 గంటలకు బయలుదేరి జూలై 20వ తేదీన ఉదయం 6 గంటలకు ఆంధ్రప్రదేశ్ లోని కాణిపాకం వినాయకుని దర్శనం, మధ్యాహ్నం 1 గంటకు నెల్లూరిలోని మహాలక్ష్మి అమ్మవారి దర్శనం, అనంతరం సాయంత్రం 7 గంటలకు అరుణాచలం చేరుకుంటుందని తెలిపారు.అరుణాచలంలో జరిగే గిరి ప్రదక్షిణ అనంతరం 21న మధ్యాహ్నం బయలుదేరి 22వ తేదీన ఉదయం జోగులాంబ అమ్మవారి శక్తిపీఠం సన్నిధికి వెళుతుందని, అక్కడ దర్శనం అనంతరం హన్మకొండకు చేరుకుంటుందని తెలిపారు.అరుణాచల గిరి ప్రదక్షిణకు టూర్ ప్యాకేజీలాగా ఆర్టీసీ అందిస్తున్నదని, ఈ ప్యాకేజీ ధరను ఒక్కొక్కరికి పెద్దలకు రూ.4500, పిల్లలకు రూ.3000లుగా నిర్ణయించడం జరిగిందని యన తెలిపారు.అన్ని సెస్‌చార్జీలు, టోలు టాక్సులు, బోర్డర్ టాక్సు కలుపుకుని టూర్ ప్యాకేజీలాగా అందిస్తున్నామని,ఈ సదుపాయాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు., ఈ ప్యాకేజిని టీఎస్ఆర్టీసీ డాట్ ఇన్ వెబ్‌సైట్‌లో రిజర్వేషన్ చేసుకోవచ్చునని, మరిన్ని వివరాలకు 9866373825, 7382855492 నెంబర్లను సంప్రదించాలని టీజీఎస్ఆర్టీసీ వరంగల్ రీజియన్ మేనేజర్ విజయభాను సూచించారు.

## బడిపంతులు కోసం విద్యార్థుల తల్లిదండ్రులు ఎదురుచూపులు



ప్రజాపక్షం/మంగపేట : మంగపేట మండలంలోని వాగొడ్డుగూడెం విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి టిఎల్ రవి డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ, ఐటీడీఏ డిడి నిర్లక్ష్యం వల్లనే మండలంలోని వాగొడ్డుగూడెం గ్రామంలో పాఠశాలలు గడిచి దాదాపు నెల రోజులుగా గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు వాగొడ్డు గూడెం గ్రామంలో ఉన్నా పాఠశాలలో విద్యార్థులు 26 మంది దాకా ఉన్న ఇప్పటివరకు పాఠశాలకు బడిపంతులు రాకపోవడం వల్లన విద్యార్థులు చదువుకోలేని పరిస్థితిలో ఉన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు అధికారులకు తెలియజేసిన గాని ఇప్పటివరకు రాకపోవడం చాలా బాధాకరం మండల విద్యాశాఖ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని పేద మధ్యతరగతి విద్యార్థులు వెంటనే ఆ పాఠశాలలో బడిపంతులుని నియమించాలని వారు డిమాండ్ చేశారు, లేని యెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు తల్లిదండ్రులు, గట్టుపల్లి సరిత, నాగేష్, దబ్బకట్ల రోజా, లక్ష్మి నారాయణ, బొగ్గుల సురేష్, చంద్ర, భవాని, కురసం బిక్షపతి, సున్నం సరిత, శేఖర్, సున్న వెంకన్న ,సున్నం శేఖర్, బొగ్గుల సరిత, దిబ్బ శివ కృష్ణ, బుడుగుల కృష్ణ, బుడుగుల రాంబాబు, గ్రామ పెద్దలు బొగ్గుల కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# షాపింగ్ మార్ట్‌ల పేరుతో ఘరానా మోసం




ప్రజాపక్షం/పాలకుర్తి: షాపింగ్ మార్ట్‌ల పేరుతో ఇతర రాష్ట్రాలకు చెందిన ముఠా ఘరానా మోసానికి పాల్పడిందని సీఐ మహేందర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గుజరాత్‌కు చెందిన పరశురాం, రజనీత్ భాయ్‌పాల్, మరో ఐదుగురు కలిసి 2022లో అర్బుడా బజార్ అనే షాపింగ్ మార్ట్‌ను స్థాపించారని ఇన్వెస్టర్స్ దగ్గర డబ్బులు తీసుకుని ప్రాంచైజీ ఇప్పించి కొంతకాలం మార్టులు నడిపిన తర్వాత అవి దివాలా తీయడంతో పరుశురాం, రజనీత్‌బాయ్‌పాల్ ఢిల్లీకి చెందిన భీమ్‌సింగ్‌ను ప్రమోటర్‌గా నియమించి ఇన్వెస్టర్ల దగ్గర భారీగా డబ్బులు తీసుకుని వసూలు చేయించి తర్వాత మార్టులు పెట్టకుండా మోసం చేశారని సీఐ తెలిపారు. దీనిలో భాగంగా 2022లో పాలకుర్తికి చెందిన ముగ్గురు వ్యక్తుల వద్ద దగ్గర అతని ఎండి చెప్పినట్లుగా మధ్యవర్తిగా ఉండి ఆర్బడ బజార్ ప్రాంచైజీ కొరకు రూ.30లక్షలు తీసుకుని చివరకు ఎలాంటి ప్రాంచైజీ పెట్టకుండా బాధితులను మోసం చేశారన్నారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పాలకుర్తి పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదుచేసి ధర్యాప్తు ప్రారంభించడం జరిగిందన్నారు. సీపీ, డీసీపీ, ఏసీపీ ఉత్తర్వుల మేరకు సీఐ ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక టీంను ఢిల్లీకి పంపి నిందితుల కొరకు వెతికి కీలక నిందితుడైన భీమ్‌సింగ్‌ను రిమాండ్‌కు పంపించడం జరిగిందన్నారు. కేసు ధర్యాప్తులో కీలకంగా వ్యవహరించిన సీఐ, ఎస్ఐ యాకూబ్ హుస్సేన్‌ను, కానిస్టేబుల్స్ నరేష్, శివ, రాజకుమార్, సోమేశ్వర్, శ్రావణ్‌లను వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్, వర్ధన్నపేట ఏసీపీ నర్సయ్య అభినందించారు. ఇలాంటి సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీఐ సూచించారు.

## సేఫ్టీ మోకులు అందించిన సిఎంకు గీతా కార్మికులు కృతజ్ఞతలు

ప్రజాపక్షం/గణపురం : కల్లుగీత వృత్తిలో ప్రమాద నివారణకు సేఫ్టీ మోకులు గీత కార్మికులకు పంపిణీ చేసిన సిఎం రేవంత్ రెడ్డికి కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తిని శివశంకర్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. కల్లుగీత వృత్తిలో సంవత్సరానికి 500 మందికి పైగా చనిపోతున్నారని కొందరు వికలాంగులు అవుతున్నారన్నారు. బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం చొరవతో రూపొందించి న సేఫ్టీ మోకు డెమో ఇప్పించడం జరిగిందన్నారు. కల్లుగీత కార్మిక సం ఘం చేసిన పలు సూచనలతో రూపుదిద్దుకొన్న సేఫ్టీ మోకు లు లస్కర్ గూడ లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించి వాటిని పంపిణీ చేసినందుకు జిల్లా కమి టీ తరఫున అభినందనలు తెలిపారు. అందుకు కృషి చేసిన బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం ఐఏఎస్‌కు మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌట్ కు, ఎక్సైజ్ శాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావు కు,టాడీ కార్పొరేషన్ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.

## పార్టీ కార్యకర్తలకు సిపిఐ అండ

సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న

ప్రజాపక్షం/జనగామటౌన్: పార్టీకి అంకితమైన కార్యకర్తలకు సిపిఐ పార్టీ అండగా ఉంటుందని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న అన్నారు. ఆదివారం కామ్రేడ్ చేయాల సిద్దయ్య గత వారం రోజుల క్రితం మృతిచెందగా ఆయనకు నివాళులు అర్పించి వారి కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని అందించి వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఆదిసాయన్న మాట్లాడుతూ సిద్దయ్య సేవలను కొనియాడుతూ కార్మిక, కర్షకుల శ్రేయోభిలాషిగా తన తుదిశ్వాస విడిచే వరకు కూడా కమ్యూనిస్టు పార్టీలో ప్రతి కార్యక్రమంలో పాల్గొంటూ ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు మంగళంపల్లి జనార్ధన్, పట్టణ కార్యదర్శి సోమయ్య, వార్డు కార్యదర్శి మహేంద్ర, మహిళ నాయకులు, ఆఫీస్ కార్యదర్శి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యం విషయంలో పౌరులకు అవగాహన అనివార్యం

లయన్స్ గవర్నర్ వెంకట్‌రెడ్డి



ప్రజాపక్షం/జనగామ టౌన్: ఆరోగ్యం విషయంలో ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండడం అనివార్యమని లయన్స్ ఇంటర్నేషనల్ 320 ఎఫ్ జిల్లా గవర్నర్ వెంకట్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఏకశిల హైస్కూల్‌లో ఆదివారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సీనియర్ క్లబ్ అధ్యక్షుడు వై సంజీవరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరంలో ఆయన పాల్గొని ప్రారంభించారు. ఈ శిబిరంలో సాధారణ పరీక్షలతో పాటు ఎముకలు, కీళ్ళు, కిడ్నీ, ఊపిరితిత్తులు, నరాలు, చిన్నపిల్లల వ్యాధులు, సంబంధిత వ్యాధులకు సంబంధించి ఆయా వ్యాధుల ప్రత్యేక వైద్య నిపుణులు 570 మందికి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా జిల్లా ప్రైవేట్ హాస్పిటల్ అసోసియేషన్ అధ్యక్షులు డా. లకావత్ లక్ష్మీ నారాయణ పాల్గొని మాట్లాడుతూ శిబిరంలో సేవలు అందించిన యువ వైద్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పూర్వ జిల్లా గవర్నర్ కన్నా పరుశరాములు, ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ ఎ శ్రీనివాస్, కల్నల్ డా. మాచర్ల బిక్షపతి, డాక్టర్లు జె బాలాజి, కోటిరెడ్డి, లింగమూర్తి, పి నాగేశ్వర రావు, రంజిత్‌కుమార్, ప్రవీణ్‌కుమార్, ప్రీతి దయాల్, స్వప్న, రీజియన్ చైర్మన్లు చందుపట్ల రవీందర్‌రెడ్డి, కలువల భాస్కర్‌రెడ్డి, శిబిరం కోఆర్డినేటర్ కదిరె రాజశేఖర్ రెడ్డి, కృష్ణజీవన్ బజాజ్, శ్రీరాం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## దంపతులను హత్య చేసిన ఉన్మాదిని కఠినంగా శిక్షించాలి

జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్‌హెచ్ఆర్‌సి) ఏటూరు నాగారం మండల అధ్యక్షుడు గంపల శివకుమార్



ప్రజాపక్షం/ఏటూరు నాగారం : వరంగల్ జిల్లాలోని చెన్నరావుపేట మండలం పదహారుచింతల తండా గ్రామానికి చెందిన బానోతు శ్రీనివాస్ సుగుణ దంపతులను కిరాతకంగా నరికి చంపిన ఉన్మాది మేకల నాగరాజు మరియు అతని సహకరించిన వారిని కఠినంగా శిక్షించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్‌హెచ్ఆర్‌సి) ఏటూరు నాగారం మండల అధ్యక్షుడు గంపల శివ కుమార్ పోలీ స్ శాఖ. ప్రభుత్వాని కోరారు. ఉన్మాది దాడిలో తీవ్రంగా గాయపడిన వారి పిల్లలకు మెరుగైన చికిత్స అందించాలని కోరారు. తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకొని న్యాయం చేయాలని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఎలాంటి సమస్యలైనా సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవాలని దాడు లు చేయడం సమంజసం కాదని ఇలాంటి వారిని మానవ మృగాలతో పోల్చి ఉరిశిక్షలకు అర్హులుగా చేసి కఠినంగా శిక్షించాలని అభిప్రాయపడ్డారు. చట్టాలను కఠినతరం చేసి శిక్షలను వేగవంతం చేయాలని కోరారు.

## మొదటి పుట్టిన రోజు వేడుకల్లో ఎమ్మెల్యే గండ్ర దంపతులు



**ప్రజాపక్షం/గణపురం :** గణపురం మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రేపాక రాజేందర్ దంపతుల కుమారుడు ఇవ్వాన్ మొదటి పుట్టినరోజు వేడుకకు హాజరై చిన్నారిని భూపాలపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు సత్యనారాయణ రావుపద్మ దంపతులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి చోటేమియా, మండల వాణిజ్య సెల్ అధ్యక్షులు కటుకూరి శ్రీనివాస్, మండల అధికార ప్రతినిధి మామిడ్ల మల్లికార్జున్,గ్రామ కమిటీ అధ్యక్షుడు ఓరుగంటి కృష్ణ,నాయకులు లక్ష్మారెడ్డి,మామిడి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ నాయకుల పరామర్శ



**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండలంలోని పెద్దతండా (కే)లో ఇటీవల మృతిచెందిన వారి కటుంబాలను కాంగ్రెస్ పార్టి నాయకులు పరామర్శించారు. ఆదివారం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ఝూన్సిరెడ్డిల ఆదేశానుసారం బాధిత కుటుంబాలను కాంగ్రెస్ నాయకులు పరామర్శించి వారికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల పార్టి అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, నాయకులు బైరు బార్గవ్, లావుడియ భాస్కర్, బాలు నాయక్, రవి, శ్రీను, రవి, నరేష్, రవి, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## సిఎస్‌సి జిల్లా కమిటీలో మండలం నుండి ఎంపిక



**ప్రజాపక్షం/పాలకుర్తి:** జనగామ జిల్లా సీఎస్‌సీ కమిటీ గౌరవ అధ్యక్షునిగా మండలంలోని తిరుమలగిరి గ్రామానికి చెందిన మాసంపల్లి నాగయ్య, మండల కేంద్రానికి చెందిన రాపోలు లక్ష్మణ్ సహాయ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కామన్ సర్వీస్ సెంటర్ జిల్లా కార్యాలయంలో విఎల్ఇల సమావేశంలో జిల్లా కార్యవర్గ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. జిల్లా కమిటీలో మండలం నుండి ఎన్నుకోబడిన నాగయ్య, లక్ష్మణ్‌లు మాట్లాడుతూ తమకు జిల్లా కమిటి ఇచ్చిన బాధ్యతలను సీఎస్‌వీ, వీఎల్ఈల సంక్షేమం కొరకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు.

# గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు

### ఆదర్శంగా నిలుస్తున్న అన్నదమ్ములు



**ప్రజాపక్షం/ఏటూరు నాగారం :** గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ ఆదర్శంగా ఏటూరు నాగారంలోని చిన్న బోయినపల్లి గ్రామానికి చెందిన అన్నదమ్ములు ఆదర్శంగా నిలుస్తున్నారు. మానవసేవే మాధవ సేవ అన్న నానుడిని నిజం చేస్తున్నారు ఆ అన్నదమ్ములు.. సేవ చేయాలని మంచి హృదయంతో నిస్సహాయులకు సేవ చేస్తూ వారి మనలను పొందుతున్నారు. వర్షాకాలం సమీపిస్తున్న వేళ మారుమూల పల్లెల్లోని ప్రజలకు వైద్య సేవలు అవసరమని భావించిన ప్రభాకర్ రెడ్డి శ్రీధర్ రెడ్డి సంజీవ్ రెడ్డి సోదరులు మెడికవర్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి సౌజన్యంతో గిరిజన ఆదివాసి గూడాల్లోని ప్రజల ఆరోగ్య రక్షణ కోసం ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలం చిన్న బోయినపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. వర్షాకాలం దృష్ట్యా అంటు వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగా నివారణ చర్యలు చేపట్టాలని ఉద్దేశంతో సోదరులు తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం పేద ప్రజల ఆరోగ్యం బాగుండాలని 20 రకాల వైద్యులతో ఈ క్యాంపు పెట్టాలని నిర్ణయించుకున్నారు. అన్ని రకాల వ్యాధులకు టెస్టులు స్కానింగ్ చేసి ఉచిత మందులు పంపిణీ చేశారు. ఉచిత మెడికల్ క్యాంపులో సుమారు 500 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు వారు వెల్లడించారు. ఆత్యాధునిక వైద్య పరికరాలతో ఈ వైద్య పరీక్షల కేంద్రాన్ని నిర్వహించినట్లు మెడికవర్ ఆసుపత్రి నిర్వహకులు తెలుపగా ఇంకా ఏమైనా అనారోగ్య లక్షణాలను ఉన్నట్టయితే వారిని కూడా మెరుగైనన వైద్యం కోసం మా తరఫున హైదరాబాదుకి పంపిస్తామని తెలిపారు. పేద ప్రజలు సరైన వైద్యం లేక ప్రాణాలు కోల్పోతున్నారని గ్రహించిన సోదరులు ప్రజల మెరుగైన వైద్య సేవలు అందిచలానే సదుద్దేశంతో ఈ మెడికల్ క్యాంపు నిర్వహించినట్లు తెలిపారు.

## పుట్ట గొడుగులకు పెరిగిన డిమాండ్



**ప్రజాపక్షం/ఏటూరు నాగారం :** అటవి ప్రాంతాలలో పక్కృతి సిద్ధంగా పుట్టల నుండి లభించే పుట్టగొడుగులు ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరం దివ్య ఔషధాలు కలిగి ఉండి సర్వ రోగాల నివారణకు పుట్టగొడుగులు ఎంతగానో మేలు కలగజేస్తాయని గ్రామీణ ప్రాంత ప్రజలు వాపోతున్నారు. గ్రామీణ అటవీ ప్రాంతాలలో వర్షాకాలం సీజన్‌లో పక్కృతి సిద్ధంగా చిన్న పూశాల పెద్ద పూశాల. జూలై నెలలో కార్తీలో ఒకవైపు వర్షాలు సమృద్ధిగా కురుస్తూ ఉండడం ఉరుములు మెరుపులు రావడం పుట్టలో చెదల నుండి పుట్టగొడుగులు లభిస్తాయి ఇవి తినడం ద్వారా ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతాయని గ్రామాలలో పెద్దలు వాపోతుండడంతో పుట్టగొడుగులకు డిమాండ్ బాగా పెరిగింది. ఒక కట్ట పుట్టగొడుగులు 60 రూపాయల చొప్పున అడవి గ్రామాలలో ప్రజలు పెద్ద ఎత్తున వీటిని సేకరించి విక్రయాలు జరుపుతున్నారు. అడవి గ్రామీణ ప్రాంతాల నుండి పుట్టగొడుగులు పట్టణ ప్రాంతాలకు తరలించి వ్యాపారులు పుట్టగొడుగులు, బోడ కాకరకాయలు అధిక ధరలకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కొంతమంది యువత పుట్టగొడుగులను సేకరించడం కోసం సమీప అటవీ గ్రామాల్లో సంచరిస్తున్నారు. దీంతో గ్రామాల్లో పుట్టగొడుగులకు భలే గా డిమాండ్ పెరిగింది.

## గజ్వేల్ పట్టణంలో ఘనంగా ఆషాడ బోనాలు



**ప్రజాపక్షం/గజ్వేల్ :** గజ్వేల్ పట్టణంలో ఆదివారం నిర్వహించిన ఆషాడి బోనాల సంబరాలు సంస్కృతి, సాంప్రదాయాలకు అద్ధం పట్టాయి. మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్త, ఆలయ కమిటీ చైర్మన్ శ్రీధర్ రావు, స్థానిక కౌన్సిలర్ బాలమణి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేయగా, పెద్ద ఎత్తున ప్రముఖులు, భక్తులు తరలివచ్చారు. ముఖ్యంగా మహిళలు బోనాలతో పెద్ద ఎత్తున తరలివచ్చి మొక్కులు చెల్లించుకోగా, ఆలయ ప్రాంగణం లో పండగ, ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది. అంతేకాకుండా కళాకారుల విన్యాసం, నృత్యాలు, శివసత్తుల జోంస్య భక్తులను విశేషంగా ఆకట్టుకోగా, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి, ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, ఫుడ్ సొసైటీ మాజీ చైర్మన్ ఎలక్షన్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు, రాష్ట్ర కార్యదర్శి నాయిని యాదగిరి, టివైఆర్ ఫౌండేషన్ చైర్మన్ తలకొక్కుల రాజు, పట్టణ పద్మశాలి అధ్యక్షులు దుర్గాప్రసాద్, ఐవిఎఫ్ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు సంతోష్ గుప్త, పద్మశాలి యువజన విభాగం అధ్యక్షులు ప్రేంకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఓసి త్రీ వైద్య శిబిరం



**ప్రజాపక్షం/గణపురం :** గణపురం మండలంలోని నగరంపల్లి శివారు ఓసి 3 ప్రాజెక్ట్ ప్రభావిత గ్రామం కొండంపల్లి గ్రామంలో ఆదివారం వైద్య శిబిరంను ఎస్ ఓ టు జిఎం టివెంకట్రాంరెడ్డి ప్రారంభించారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల వల్ల పరిసర ప్రభావిత గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండాలనే ఉద్దేశంతో సింగరేణి సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం ఐఆర్ఎస్ ఆదేశాల మేరకు ఏరియా జనరల్ మేనేజర్ సయ్యద్ హాబీబ్ హుస్సేన్ ఆదేశానుసారం వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భూపాలపల్లి సింగరేణి ఏరియా హాస్పిటల్ వైద్య బృందం ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు. వైద్య సిబ్బంది గ్రామస్తులకు ముందుగా వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల వల్ల కలిగే నష్టాలు జబ్బుల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను గ్రామస్తులకు వివరించారు. వ్యాధుల బారిన పడకుండా సింగరేణి వైద్యులు అందించే వైద్య సలహాలన్ని పొంది అనారోగ్యం పాలు కాకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిక్షమయ్య పి ఓ కేటికె ఓసి 3 మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ హరి ప్రసాద్, డాక్టర్ రాజేశ్వర రావు, బాలరాజు, ఎస్ఈ ఏరియా అధికార ప్రతినిధి,అజ్మీర తుకారాం తదితరులు పాల్గొన్నారు.

## పూజితను ఆదర్శంగా తీసుకోవాలి

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** పట్టుదలతో చదివి సిఏ లో ఉత్తీర్ణత సాధించిన పూజితను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. భూపాలపల్లి పట్టణంలోని హార్ట్ ఫుల్ నెస్ మెడిటేషన్ ఇనిస్టిట్యూట్ విద్యార్థిని చెరుకుపల్లి పూజిత ఇటీవల వెలువడిన సిఏ(చార్టెడ్ అకౌంటెంట్) ఫలితాలలో ఉత్తీర్ణత సాధించగా, ఆ విద్యార్థిని పూజితకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శాలువా కప్పి, స్వీటు తినిపించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎస్సార్ మాట్లాడుతూ.. మెడిటేషన్ ద్వారా అమోఘమైన శక్తిని పొంది, ఏకాగ్రతతో ఎలాంటి ఒత్తిడి లేకుండా మొదటి అటెంప్ట్ లోనే చిన్న వయసులోనే పూజిత కఠినతరమైన సిఏ (చార్టెడ్ అకౌంటెంట్) పరీక్షలో ఉత్తీర్ణత సాధించడం పలువురు విద్యార్థులకు ఆదర్శనీయమన్నారు. అనంతరం ఎమ్మెల్యేకు నిర్వాహకులు శాలువా కప్పి ఘన సన్మానం చేశారు. కాగా, పూజిత తల్లి దండ్రులు చెరుకుపల్లి రవీందర్ మాధవి దంపతులిద్దరూ హార్ట్ ఫుల్ మెడిటేషన్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ గా మరియు ప్రిసిప్టర్ గా పని చేస్తుండటం విశేషం. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు ఉన్నారు.

## కిరాణా దుకాణంలో చోరీకి యత్నం



**ప్రజాపక్షం/నర్సాపూర్ :** కిరాణా దుకాణంలో గుర్తు తెలియని దుండగులు చోరీకి యత్నించిన సంఘటన నర్సాపూర్ మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో శనివారం రాత్రి చోటుచేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెం దిన ఆంజనేయులు కిరాణా దుకాణం నడిపిస్తూ జీవనం సాగిస్తున్నాడు. శనివారం రాత్రి గుర్తు తెలియని దుండగులు దుకాణం షటర్ తాళం పగలగొట్టడానికి విఫలయత్నం చేశారు. తాళం ఎంతలా రాకపోవడంతో పైన ఉన్న సిమెంట్ రేకులకు కన్నం పెట్టారు. దుండగులకు ధైర్యం చాలకనో, ఎవరైనా అక్కడికి రావడంతోనో షాపులోకి చొరబడకుండా వెళ్లిపోయారు. గ్రామంలో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీస్ అధికారులు నిఘా ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరారు.

## గ్రంథాలయ పరిషత్ చైర్మన్ రియాజ్‌కు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ శుభాకాంక్షలు



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతి నిధి:** తెలంగాణ రాష్ట్ర కేంద్రీయ గ్రంథాలయంలో ఆదివారం రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ రియాజ్ పదవీ బాధ్యతలను స్వీకరించారు. కాగా, ఇట్టి కార్యక్రమానికి డాక్టర్ రియాజ్ ప్రత్యేక ఆహ్వానం మేరకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రియాజ్ కి ఎమ్మె ల్యే గండ్ర సత్యనారాయణ రావు పూల బొకే ఇచ్చి, శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, పీసీసీ కోఆర్డినేటర్ మార్క విజయ్ తదితరులు ఉన్నారు.

## శాంతి భద్రతలపైనే ప్రత్యేక నిఘా: ఎస్‌పి



**ప్రజాపక్షం/రేగోడ్ :** జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు పైనే ప్రత్యేక నిఘా ఉంచామని జిల్లా ఎస్‌పి ఉదయ్ కుమార్ రెడ్డి అన్నారు పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశిలించారు అనంతరం అయన మాట్లాడుతు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని పోలీస్ సిబ్బంది సూచించారు గ్రామలలో పెట్రోలింగ్ ముమమ్మరంగా చేయస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏ ఎస్పీరాజేష్ సిఐ రేణుక ఎస్సైరాజయ్య ఏఎస్సైమల్లేష్ తదితరులు ఉన్నారు.